# వెలుగు

'ఇవ్వాళేమిటో చెప్పలేని ఆనందంగా వుందోయ్ శేఖరం' అన్నాడు మూర్తి బట్టలు వేసుకుంటూ.

'నిజమే అన్నయ్యా. ఇవాళ పాప పుట్టిన దినం' చంద్రశేఖరం నవ్వుతూ అన్నాడు. పాప పుట్టినదినంనాడు మూర్తిలో అనంత శోకాలు ముప్పిరిగొంటాయి.

మూర్తి కళ్ళు గిర్రున తిరిగేయి. ఇంకా అస్పష్టం కళ్ళకి కడుతూంది. భార్య జీవన మరణాల పొలిమేరల్లో వూగిసలాడుతూంది. తను సంవత్సరం నిండిన పిల్ల లక్ష్మిని ఎత్తుకుని ఆమె ముందు నిల్చున్నాడు. ఆమె రెప్పలు వాల్చకుండా పాపవేపు ఆశగా చూస్తూంది.

'పాపకి భయంలేదు' అన్నట్టు మూర్తి ఆ పసిదాన్ని హత్తుకున్నాడు. భార్య కళ్ళు అలాగే తెరిచివున్నాయి. జ్యోతి ఆరిపోయింది.

తనకి పిల్లని సాకడం తెలీదు. సమయానికి శేఖరం దేవుడిలా వచ్చేడు.

మూర్తి 'అస్తినాస్తి' గురించి ఎన్నడూ తీవ్రంగా ఆలోచించలేదుగాని, నిత్యం మానవ జీవితంమీద ఏదో అతీతశక్తి ప్రభావం పడుతూనే వుంటుందని నమ్ముతాడు.

శేఖరం వరసకి తమ్ముడు. పల్లెటూరి చదువు వంటపట్టలేదు. అక్కడే బతుకు తెరువులేక బాధపడుతూన్న సమయానికి [illegible] అతణ్ణి తీసుకొచ్చాడు ఐదేళ్ళ క్రితం తన పెళ్ళి [illegible]—అదే రెండో పెళ్ళి ముందు. పాప పుట్టడం, తల్లి పోవడం శేఖరం కళ్ళముందే జరిగేయి.

తల్లి బతికివున్నప్పుడు కూడా అంతటి దాన్ని శేఖరమే నిత్యం ఎత్తుకుతిప్పేవాడు. ఆమె పోయేకా పాపకి తనే సర్వస్వం. గుజ్జం ఆటలో గుజ్జం—అన్నం పెట్టేతల్లి.

రాత్రుళ్ళు చల్లగా డాబామీద చాపేసుకు పడుకున్నప్పుడు శేఖరంతలలో ఆలోచనలు పరుగెత్తకపోలేదు. ఆ తోటివాటి రాతలేపడ్డ మధన యింతా అంతా గాదు.

తనవాళ్ళు, తనవూళ్ళోవాళ్ళు తనని వొక నిరర్థక జీవిగా పరిగణించేరు. తనని సుమారుగా అంతా విస్మరించేరు. వదిన కొన్నాళ్ళు అన్యాపదేశంగా మాటిమాటికి అని తరవాత మొహంమీద తిట్టడం ఆరంభించింది.

చదువు బాగా అబ్బలేదు. వృత్తి రాదు. చివరకు యాచనకూడా చాతకాదు. జఠరాగ్ని బడబాగ్ని! ఇలా తిని పందిలా పడు వుంటావు అని వదిన రైలింజనులా కూస్తూంటే అన్న వింటూ వూరుకున్నాడు. ఆ పల్లెటూరిలో బతుకు దుర్భరంగా తోచింది.

పోతే కొత్త దయగా చూసేది కొంతకాలం విడిచిన మేనమామకూతురు గౌరి. గౌరికీ తనకీ యీడుజోడు. చిన్నప్పటినుంచీ కలిసి ఆడుకొన్నారు. ఈడువచ్చి యింగితజ్ఞానం వచ్చినా ఆమెకి తనమీదగల అభిమానం తగ్గలేదు. తనని పెళ్ళాడుతుంది. కాని మామో అగ్నిహోత్రావధాన్లు. కంటపడినప్పుడల్లా

## అంగర వెంకట కృష్ణారావు

అనరాని మాటలని, మళ్ళీ యింటిపట్ల వొస్తే దేహశుద్ధి చేస్తానన్నాడు. రెండువూళ్ళ కరణీకం చలాయిస్తూ అందర్నీ పీడుకు తినే ఆ దుర్మార్గుడికి జాలియెలావుంటుంది!

శేఖరం పక్కకి తిరిగి మోచెయ్యి తలగడ చేసుకున్నాడు. దమ్ములాగినప్పుడల్లా బీడీకొన ఎఱ్ఱబారుతూంది.

సమయానికి మూర్తి అన్నయ్య ఆదుకోకపోతే తనగతియేమాశ్లో! ఆత్మహత్య! ఈ ఆలోచనతోనే బీడీచివర నిప్పులాగే కళ్ళు జ్వలించేయి.

'ఇప్పుడు మనకివచ్చిన లోటేం లేదు. లక్ష్మి నా చేతుల్లోనే పెరిగింది. అదే నాకీ లోకంలో వొక ఆశాజ్యోతి. కాని పాలనా పోషణా నా మీద వొదిలి పెట్టేశాడు మూర్తి అన్నయ్య. ఇతను మరి పెళ్ళి చేసుకోడు. లక్ష్మి పెద్దదైతే మనకింత తిండి పెట్టకపోదు. మనకున్న వ్యసనాలేమిటి, వొక్క బీడీ తప్పిస్తే... కాని గౌరి విషయం!'

అతడి కడుపులో కెలికినట్టయింది. మోచేతులమీద ఆనుకుని బోర్లా పడుకున్నాడు. గౌరి యౌవనం మోదుగుపువ్వులా వికసించింది. అది లేకపోతే తను బతికేదేం ప్రయోజనం! కాని దానితండ్రి కలలో కూడా దాన్ని తనకివ్వడు. ఇలా కాలక్షేపం చేస్తూ కూచుంటే యేదో రోజున దాని పెళ్ళిశుభలేఖ వస్తుంది, తనకి కాదు—మూర్తి అన్నయ్యపేర!

శేఖరంపొర్లు పెడక్కింది. లేచి పచారు చేస్తున్నాడు.

'గౌరిని లేవదీసుకుపోవాలి. ఏ కలకత్తానో బొంబాయో పారిపోవాలి. అక్కడ కూలిచేసుకుని అయినా బతకవచ్చు. తరవాత నిదానంగా డబ్బు సంపాదించవచ్చు. నేను ఇల్లి రహస్యంగా గౌరికి విషయం చెప్పుకుంటే వింటుంది. అదేం కొత్తదా. సంజపడాకయేటికి నీళ్లమిషమీద వచ్చి ఎన్నిసార్లు కరుణించలేదు. కాని అదికూడా దాని తండ్రికి కూతురే! నిన్ను పెళ్ళాడితే యేం తినాలి, గడ్డి గాదెరా అంది చాలాసార్లు. ఒక మాళిగం దెలమీద ఆనుకుని మాటలు చెరిస్తూనే, నువ్వు తరవాత కాని నచ్చే పెద్దమ్మవి శేఖరంబావా అంది. అంటే మరేం కాదు. తనకు డబ్బులేదు.'

హఠాత్తుగా మనసెందుకో ముడుచుకుని శంఖంలా చెయ్యిపెట్టి దమ్ములాగేడు. తలగింగురుమంది.

'నిజమే, డబ్బులేనివాడు పెళ్ళానికికూడా అలుసే. డబ్బుంటే పశువునికూడా గౌరవిస్తుంది లోకం. ఎల్లమ్మజాతరలో నేను యిద్దరు పైలువాన్ని చిత్తుచేసినప్పుడు వెండి కప్పు ఎవరిద్వారా ముట్టింది! అజీర్తి రోగంతో మూల్గుతూ అస్కా పక్షిలా వున్న మామద్వారా. ఆ కప్పు చెరిపించి గౌరికి పట్టీలు చేయించా. ఏ దగ్గున కోట







రెమి హాస్యనాటకం—ప్రతి శుక్రవారం రేడియో సిలోన్—41.72 మీటర్ల మీద సా॥ 6-30 నుండి 6-45 గం॥ల వరకు వినండి.




నా చేతుల్లోనే తొడిగా దానిపాదాలకి. వాళ్లింట్లో అదొక అబద్ధం, మా యింట్లో నేనొక అబద్ధం ఆడాం. దాని అబద్ధానికి దాని వెంట్రుక తెగలేదుగాని, నా పీక పూడిపోయింది అన్నయ్యకత్తితో.

అయితే! గౌరిని లేవదీసుకొని దూరంగా పుడాయించాలంటే ముందు డబ్బు కావాలి. డబ్బెలా వస్తుంది. అందులోకీ యీ మహా పట్టణంలో! అసంభవం! ఇహ యీ బ్రతుకిలా నీళ్లు కారవలసిందే. అటు గౌరీ పాలిక్కి. ఇటు యెన్నాళ్లయినా బతుకు దొప్పకింద దొప్పే!'

శేఖరం ఆ బీడీ పారేసి మరోటి వెలిగించి గుప్పు గుప్పున దమ్ములు లాగేడు. అతడి హృదయంలాగే బీడీకొస యెఱ్ఱ యెఱ్ఱగా జ్వలించింది.

* * *

పుట్టినరోజున లక్ష్మి యేం కోరితే అది చెల్లించడం మూర్తి అలవాటు. ఆ పుదయం అడిగితే సినీమాకి వెళ్తానంది. తనకి ఆవేళ ఆఫీసులో మీటింగు. పై అధికార్లు వచ్చేరు. ఇంటికొచ్చేసరికి ఆలస్యం అవుతుంది. శేఖరాన్ని తీసుకెళ్లమన్నాడు. వెళ్లేముందు ఆఫీసుకు రమ్మన్నాడు.

లక్ష్మి! అందాలబరిణ. ఐదోయేడు అవాళే ప్రవేశించింది. జాజాకుగా పుంటుంది. కోలగా పెద్దకళ్లు. బంగారు ఛాయ. నవ్వితే బుగ్గలు లొత్తలు పడతాయి. పట్టుపరికిణీ జాకెట్టు తొడిగించేడు శేఖరం. పనిపిల్ల రెండుజడలు వేసింది. చామపిలకలా ముచ్చటగావున్న ఆ జడల చివర కొత్త కాసెనురిబ్బన్లు మెరుస్తున్నాయి.

శేఖరం లక్ష్మిని యెత్తుకుని ఆరుగంటలు కావస్తోందనగా మూర్తి ఆఫీసుకు వెళ్లేడు. మూర్తి జేబులోంచి నెక్లేసుతీసి కూతురు మెడలో వేసేడు. రవ్వలుపొదిగిన నెక్లేసు తళతళా మెరుస్తూంది.

'శేఖరం! పిల్ల జాగ్రత్త! తల్లీ యేం సినీమా చూస్తావమ్మా?'

'భయంకర ఆకాశ రాకుసులు!'

మూర్తి విరగబడినవ్వి కూతుర్ని ముద్దు పెట్టుకున్నాడు. శేఖరం యెత్తుకుని వీధిలో పడ్డాడు.

బజారువీధి హడావుడిగా వుంది. బస్సు, బస్సులు, కార్లుఎలక్ట్రిదీపాలు, మిఠాయి దుకాణాలు-స్వర్గంనుంచి దిగివచ్చినట్లున్న మనుషులు. శేఖరం తలలో తిరిగి ఆలోచనలు బయల్దేరేయి.

ఒక స్త్రీ-ఒక పురుషుడు! పెనేసుకున్న చేతులు. ముసిముసినవ్వులు! మిఠాయి దుకాణాల దగ్గర కార్లు ఆగుతాయి. డ్రైవ

పొట్లాలు లోపలికి అందిస్తాడు. ఆ నాజూకు చేతులు! చిక్కుడుకాయల్లా పొడుగాటి వ్రేళ్ళ చివర మెరిసే యెఱ్ఱటిగోళ్లు! దొండ పండువంటి పెదాలమీద గర్వంగా చిరు నవ్వులు " టిష్యూచీరల్లోంచి లెంపకాయ ఫెడీమని కొట్టినట్టు తొంగిచూచే యౌవనం!

తన గతి యెలా వుంది! అనేమీలేవు. పైగా బానిసబతుకు, ఈనాడు మూర్తి తన మీద దయగా వున్నాడు. రేపెలా వుంటాడో స్వతంత్రంగా బతకలేకపోతే చావు మేలు. స్వతంత్రంగా బతకాలంటే డబ్బు కావాలి. అదివుంటే గౌరితో దూర దేశం పారిపోవచ్చు.

లక్ష్మి దీపాలు, దుకాణాలు, కార్లు చూస్తూంది. చూడబోయే 'భయంకర ఆకాశ ఘాతుకులు' సినిమా వూహించుకు మురిసి పోతూంది. బాబాయిచెయ్యి విస్సాటంగా వూపుతూ నడుస్తూంది. ఏవో పిచ్చిప్రశ్నలు మధ్యమధ్య వేస్తూంది.

ఎదురుగా వస్తూన్న కారులైటులో లక్ష్మి మెడలోని రవ్వల నెక్లేసు తళతళ మెరిసింది. మెరుపులా ఆలోచన తట్టింది శేఖరానికి. ఈ నెక్లేసు సుమారు రెండువేలు చేసుంది. దీని నమ్మి, వచ్చిన ధనంతో గౌరిని లేవదీసుకు దూరదేశం పారిపోవచ్చు. ఈ బుద్ధి పుట్ట గానే శేఖరం గుండె ఝల్లుమంది. వెంటనే కీనీడల్లోకి తప్పుకున్నాడు. మనసు పరిపరి విధాల పోయింది. ఇటువంటి అవకాశం తిరుచురాదు. ఇది తన మంచికే వచ్చింది. దీన్ని జారవిడిస్తే ముందుగతి అధోగతే!

'బాబాయ్! మిఠాయి కొనవా!' లక్ష్మి. శేఖరం పరాకుగా అలాగే అన్నాడు. కాని అతనక్కడలేడు. నెక్లేసు సొమ్ముతో గౌరీతనూ కలకత్తా పారిపోయారు. అక్కడ నుంచి వెంటనే బొంబాయి. మారుపేర్లతో ఖుషీగా కాలం గడుపుతున్నారు. శేఖరానికి పంట బాగావచ్చు. మొదట చిన్న టీ దుకాణం పెట్టేడు. అది నానాటికి పెరిగి పెద్ద హోటలైంది. గౌరితో కారు షైర్లు తిరుగుతున్నాడు, ఒకే స్వర్గానందం!

కా రెన్నాళ్ళు! అంతా పేకమేడలా కూలిపోయింది. ఒకనాడు హఠాత్తుగా పోలీసులువచ్చి యిద్దర్నీ బంధించుకు తీసుకు పోయేరు. కోర్టులో హాజరుపెట్టేరు. కాని మూర్తికి సాక్ష్యం యేది. అతను ఆవాళ సాయంత్రం పిల్లమెడలో నెక్లేసు వేసినట్టు గాని, అసలు పిల్లని తనతో సినిమాకు పంపి నట్టుగాని ఋజువు యేదీ! ఎవరక్కడ! లక్ష్మి. తనవేపే చూపిస్తూంది, కోమలమైన-కాదు, తుపాకీలాంటి చూపుడువ్రేలు! 'అడిగో! ఆ బాబాయ్ నా నెక్లేసు లాక్కుని, నన్ను బజార్లో వదిలి పారి పోయేను!' కోర్టు అట్టుడికిపోతూంది! నల్ల కోట్లు, తెల్లపాగాల, నెక్టైల ప్లీడర్లు హాహాకారం చేస్తున్నారు. 'ముద్దాయి దోషి! రెండు సంవత్సరాలు కఠినశిక్ష!' జడ్జీ వురి మేడు.

శేఖరం వొళ్లు వొణికింది, అతనికి జైలంటేనే భయమేస్తూంది. మరీ కీనీడలోకి తప్పుకున్నాడు. బీటు పోలీసు తనవంకే చూస్తున్నాడు!

సాక్ష్యం యేకోశానా దొరక్కుండా వుండాలంటే లక్ష్మిని చంపెయ్యాలి! తల తిరుగుతూంది! ఆ వేశంలో లక్ష్మిచేతిని పిడి కిట్లో బిగించేడు. ఆ పిల్ల కెవ్వుమంది. లక్ష్మి కళ్లల్లోకి సూటిగా చూసేడు. ఈ నలుసును తుడిచి పెట్టెయ్యాలి. ఎలాగ? కత్తితో పొడిచి—ఈ పూట. పీక నులిమి—అమ్మో!... విషంపెట్టి—అంతే.. విషం...విషం.....— కల విషం......

మిఠాయి దుకాణంలో పోకలడ్డూ కొని లక్ష్మికిచ్చేడు. వేరే హల్వా పొట్లం కొన్నాడు. లక్ష్మి లడ్డూ తింటూ నడుస్తూంది. పక్కనేవున్న షాపులో ఎలకల మందుకొన్నాడు. సందులు గొందులు తిప్పి తిప్పి సముద్రపొడ్డు చేరుకున్నాడు.

'బాబాయీ! కాళ్లు పీకుతున్నాయి, యెత్తుకో...' లక్ష్మి. అతడు వినిపించుకో లేదు.

'బాబాయీ! భయంకర ఆకాశ ఘాతుకు లెక్కడ?...'

అతడు వినిపించుకోలేదు. ఆ పిల్లని యెత్తుకుని సముద్రపొడ్డంట నడిచిపోతున్నాడు. ఇళ్లుదాటి, గుడిసెలు దాటి, కొబ్బరితోట, యెత్తుపుట్ట దిబ్బలుదాటి సూటిగా నడిచిపో



# ★ వెలుగు ★

ఉన్నాడు. అక్కడ జనసంచారం లేదు. కళ్లుండీ నోరులేని చుక్కలు, అర్థం లేకుండా శబ్దించే సముద్రపు టలలు, హోరని యేడ్చే యీదురుగాలి తప్ప మరేం లేదు. అతడి భుజంమీద ఆ పసిగుడ్డు నిశ్చింతగా నిద్ర పోతూంది.

శేఖరం యిసకదిబ్బలమధ్య చేరేడు. అక్కడ బాగుంది. శవాన్ని చక్కగా పూడ్చి పెట్టవచ్చు. గాలి 'జాం ఝాం' మంటూంది. మసక చీకటిగావుంది. దూరంగా తోటలలో కొబ్బరిచెట్లు దెయ్యాల్లా తలలూపుతున్నాయి. లక్ష్మిని నెమ్మదిగా ఇసకలో పడుకోపెట్టేడు. హల్వా పొట్లంవిప్పి ముందుకలిపేడు. లక్ష్మిని లేపబోయేడు. చేతులు వణికేయి. శరీరము ముచ్చెమటలు పోసింది.

ఇంతలో చీకటిలో యేదో కదులుతూంది. అది దగ్గరగా వచ్చింది. కుక్క! మొత్తే కదిలిస్తూ తోకాడిస్తూంది. యాదాలాపంగా సగం హల్వా దానిముందు విసిరేడు. అది గబాల్న మింగి అందుకుంది. కొంతసేపు యిటూ అటూ తిరిగింది. అక్కడే పడుకుంది.

దూరంగావున్న తీర రక్షణశాఖవాళ్లు 'ఇన్స్పెక్టు' వేసి తీరపరిసరాల్ని పరీక్షిస్తున్నారు. అదిపత్తు సముజ్వలమైన కాంతి కిరణం అసమయానికి సరిగ్గా శేఖరం వున్న వెంపే తిరిగి అక్కడ కొన్నిక్షణాలు నిలకడగా వుంది.

కుక్క వొత్తిగిలి పడుకుంది, కాని పొరదన్న కూడదేమో మూలుగుతూ గిలగిల తన్నుకుంటూంది. అది కుక్కా? కాదు లక్ష్మి. ఆ పసిపిల్ల పిడికిళ్లు బిగించి వెల్లకిలా పడివుంది. మొహమంతాలుబ్బి, దవడలు దగ్గర పడిపోయేయి. మిశ్రగుప్తపడి యోగశ్వాస వస్తూంది. చూస్తూండగా ఆ బొందిలోంచి హంస యెగిరిపోయింది. ఆమె ఆత్మ తన ముందు ప్రత్యక్షమై 'బాబాయ్! నువ్వే భయంకర ఆకాశ రాక్షసుడివి' అంటూంది. తనగుండెలు తనచెవుల్లో కొలిపోట్లు వినిపిస్తున్నాయి.

పొట్లం సముద్రంలో విసిరి, చెయ్యి కడుక్కొని లక్ష్మిని లేపేడు.

'పదమ్మా! సినిమా వేళయి పోయింది.'

'భయంకర ఆకాశ రాక్షసులా...?'

'కాదు-వెలుగు' ★


కోల్గేట్ క్లోరోఫిల్
చిగుళ్లను గట్టిపరుస్తుంది!




ఇంతను మించిన చేతనమైన క్లోరోఫిల్ కలిగివున్న మరొక టూత్‌పేస్ట్ లేదు
CTPA/6/7

ప్రశస్తమైన కాఫీ పొడరు

స్వచ్ఛమైనది

శ్రేష్ఠమైనది

Fresh, Fragrant & Delicious
ఆంధ్ర కాఫీ పౌడరు
ANDHRA Coffee
ఆంధ్ర కాఫీ యిండస్ట్రీ, గుంటూరు.
Quality is our Motto

బ్రాంచీలు:- బ్రాడీపేట, బాపట్ల, సత్తెనపల్లి, నర్సరావుపేట, నిడుబ్రోలు.

ఆంధ్రా కాఫీ ఇండస్ట్రీ

H. O. పట్నంబజారు - గుంటూరు-1

స్త్రీల ఆరోగ్య సౌభాగ్యములకు
లోధ్ర



ఆంధ్రప్రదేశ్ ఏజంట్లు.
మెసర్సు సీతారామాంజనేయ స్టోర్సు ఏజెన్సీస్
విజయవాడ, సికిందరాబాదు.